# ప్రజా ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడాలి

### – ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి




**భువనగిరి, మార్చి 25 (మనం న్యూస్):** బిడ్డను సాకే విధంగా ప్రజాప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి పాటు పడాలని ఎం.ఎల్.సి. ఎలిమినేటి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం నాడు జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో నాలుగు రోజులలో ఎమ్మెల్సీ పదవీ కాలాన్ని పూర్తి చేసుకోబోతున్న ఎం.ఎల్.సి. ఎలిమినేటి కృష్ణారెడ్డిని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, 2017 మార్చి 21న మండలి శాసన సభ్యునిగా పదవి చేపట్టానని, వచ్చే నాలుగు రోజులలో తన పదవీ కాలం పూర్తి అవుతుందని తెలియజేస్తూ, తన ఆరేళ్ల పదవీకాలంలో సహకరించిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. గ్రామాల అభివృద్ధిలో భాగంగా బడుగు బలహీనవర్గాల సేవలకు ఉపయోగకరంగా ఉండేందుకు తన ఎమ్మెల్సీ నిధుల ద్వారా 90 కమ్యూనిటీ భవనాలకు నిధులు మంజూరు చేశానని, ధర్మారెడ్డిపల్లి గ్రామంలో అద్భుతంగా నిర్మించబడిన కమ్యూనిటీ భవనం తనకు తృప్తినిచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచులు తమకు ప్రజలు ఇచ్చిన బాధ్యతలను సరిగా వినియోగించి ప్రజలకు సేవ చేయాలని, సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి తోడ్పడాలనే సూక్తి ఎవరికి వారు అన్వయించుకోవాలని, మూడున్నర కోట్ల మంది ఆకాంక్షలతో వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని బిడ్డను సాకే విధంగా ప్రజా ప్రతినిధులు సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతూ, మనతో పాటు మన ప్రక్కవారిని కూడా పైకి తెచ్చేందుకు కృషి చేయాలని, ఇతరుల మేలుకోరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మార్చి 27న జనచైతన్య యాత్రను జయప్రదం చేయండి

### – కంబాలపల్లి ఆనంద్ సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు




**పెద్దఅడిశర్లపల్లి, మార్చి 25 (మనం న్యూస్) :** మార్చి 17 నుండి 29 వరకు సిపిఎం ఆధ్వర్యంలో జరిగే జనచైతన్య యాత్ర సందర్భంగా నల్లగొండలో 27వ తేదిన భాస్కర్ టాకీస్ వద్ద జరిగే సభను జయప్రదం చేయవలసిందిగా సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కంబాలపల్లి ఆనంద్ పిలుపునిచ్చారు.శనివారం పి.ఏ.పల్లి మండలంలోని పోల్కంపల్లి గ్రామములో ఉపాధి కూలీలతో జన చైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబించే ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మూడు బృందాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మార్చి 27న నల్లగొండలో పెద్ద ఎత్తున సభ నిర్వహిస్తున్నారని దీనికి ప్రజలు కార్మికులు ప్రజా సంఘాలు అధిక సంఖ్యలో హాజరై యాత్రను జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పెరిక విజయ్ కుమార్ ఉపాధి కూలీలు కె ఎల్లమ్మ సైదమ్మ అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పైళ్లకు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత



**బీబీనగర్, మార్చి25, (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఈ నెల 29వ తేదీ (శ్రీరామనవమి) రోజున ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా శనివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గోలి పింగల్ రెడ్డి ,ఆర్యవైశ్య మహసభ జిల్లా అధ్యక్షుడు మల్లగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుధాకర్ గౌడ్, సింగల్ విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి , రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు బొక్క జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ .అక్బర్, కురిమిండ్ల కృష్ణారెడ్డి, ఆముదాల పాండు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికే కృషి: సర్పంచ్ శ్రీదేవి శ్రీనివాస్




**చింతపల్లి మార్చి 25(మనం న్యూస్):** గొడుకొండ్ల గ్రామాభివృద్ధికీ నిరంతరం కృషి చేస్తున్నామని సర్పంచ్ కొండూరి శ్రీదేవి శ్రీనివాస్ తెలిపారు. దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ చేతుల మీదుగా మొదటి జాతీయ అవార్డు(బహుమతి) తీసుకోవడం చాలా సంతోషదాయకంగా ఉందన్నారు. ఎమ్మెల్యే కృషి వల్లపట్టణంలో సెంటర్ లైటింగ్, రూ. 40 లక్షలతో సీసీ రహదారులు, మురికి కాల్వలు, తదితర అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. ఈ మేరకు పలువురు సర్పంచుకు చరవాణి ద్వారా అభినందనలు తెలిపారు. 9వ వార్డు సభ్యురాలు మామిడి మాధవి ప్రత్యేక అభినందలు తెలిపి గ్రామాభివృద్ధికీ అందరూ సహకరిస్తే చింతపల్లి మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుటకు ఆమె కృషి చేస్తుందన్నారు.

# నిరుద్యోగ మహాధర్నాకు తరలివెళ్లిన చింతపల్లి మండల భాజపా శ్రేణులు

**చింతపల్లి మార్చి 25(మనం న్యూస్):** భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎంపీ బండి సంజయ్ ఆధ్వర్యంలో శనివారంహైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన నిరుద్యోగ మహాధర్నాకు చింతపల్లి మండల నుంచి భాజపా శ్రేణులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ మేరకు చింతపల్లి మండల భాజపా అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ నేతృత్వంలో తరలివెళ్లి ప్రముఖులను కలిశారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు,కార్యవర్గ సభ్యులు గోపిడి అనిల్ రెడ్డి, కనిగిరి గోవర్ధన్, మండల ప్రధాన కార్యదర్శి మహేష్, పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**పెన్ పహాడ్ మార్చి 25 మనం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎంపిపి నెమ్మాది భిక్షం అన్నారు. శనివారం మండల పరిధిలోని గాజుల మోల్కాపురం, చిదేళ్ల, చెట్ల ముకుందాపురం, తంగెళ్ల గుడెం గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... రాబోయే బిఆర్ఎస్ పార్టీని మూడోవ సారి గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సీతారంరెడ్డి నాయకులు దొంగరి యుగేందర్, మామిడి అంజయ్య, నాగార్జున, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, అంజయ్య, అమృతరెడ్డి, కీర్తి, వెంకట్రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అదానీ కుంభకోణంపై చర్చ జరగనీయకుండా తప్పుదొవ పట్టిస్తున్న బిజెపి



**తిరుమలగిరి మార్చి 25 మనం న్యూస్:** అదానీ కుంభకోణంపై చర్చ జరగనీయకుండా బిజెపి విశ్వప్రయత్నాలు చేస్తు, ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై లోక్ సభ సెక్రటేరియట్ అనర్హత వేటు వేయడం చాలా దుర్మార్గమని, కుంభకోణం విషయం బయటకు రాకుండా చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే రాహుల్ గాంధీపై అనర్హతవేటు వేశారని, కోర్టు ఇంకా 30 రోజుల అప్పీల్‌కు సమయం ఇచ్చిందని, ఈలోపే అనర్హతవేటు ఎందుకని ప్రశ్నించారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ చేసిన పాదయాత్రలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారని, దీనిని జీర్ణించుకోలేక ప్రధాని మోదీ ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గర్భిణిలకు, బాలింతలకు రక్త పరీక్షలు



**తిరుమలగిరి మార్చి 25 మనం న్యూస్:** పోషణ పఖ్వాడ కార్యక్రమంలో భాగంగా బాలికలకు, గర్భిణిలకు, బాలింతలకు కిషోర బాలికలకు ఉచిత రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డిఎంహెచ్ఓ కోటా చలం తెలిపారు. శనివారం మండల పరిధిలోని జలాల్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పోషణ పఖ్వాడ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... వైద్య, ఆరోగ్య, శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న వారిని గుర్తించి, ప్రభుత్వ ఆసుపత్రులలో వారికి తగిన చికిత్స అందించే చర్యలను తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్, నాగరాజు, రజిని, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డు–2023



**పెద్దఅడిశర్లపల్లి, మార్చి 25 (మనం న్యూస్) :** పి.ఏ.పల్లి మండల ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం రోజున 'దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయత్' సతత్ వికాస్ పురస్కార్–2023 లో భాగంగా కొన్ని కేటగిరీలలో ఉత్తమ పంచాయతీలకు అవార్డులు రావడం జరిగింది. పోల్కంపల్లి గ్రామ పంచాయతీకి రెండు కేటగిరీలలో ప్రథమ అవార్డు మరియు ద్వితీయ అవార్డులు సర్పంచ్ కదారి శ్రీనివాస్ యాదవ్ కి మండల యంపీపీ గారి చేతులమీదుగా ఈ అవార్డ్ అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి ప్రతాప్ రెడ్డి, యంపీడివో మోహన్ రెడ్డి, కార్యదర్శి శ్రీశైలం పాల్గొనడం జరిగింది.సర్పంచ్ గారు మాట్లాడుతూ మా గ్రామ పంచాయతీ కి ఈ అవార్డు రావడానికి సహకరించిన పాలక వర్గం సభ్యులకు, కార్యదర్శి శ్రీశైలం గారికి గ్రామ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## భట్టుగూడెంలోని శ్రీ సీతారామ స్వామి ఆలయంలో నవగ్రహ విగ్రహాల ప్రతిష్ట పూజలు..



**బీబీనగర్, మార్చి25, (మనం న్యూస్) :** మండలంలోని భట్టుగూడెం గ్రామంలో గల శ్రీ సీతారామ స్వామి ఆలయంలో నవగ్రహ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో బాగంగా శనివారం సర్పంచ్ గెగ్గలపల్లి మాధవిపురుషోత్తం రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పల్ల రాంరెడ్డి ఆధ్వర్యంలో ఆలయంలో హోమ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు సతీసమేతంగా పాల్గొని హోమ పూజల్లో పాల్గొని, స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం విగ్రహాలను గంగలో వేసి పవళింపు సేవ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంజీవరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు రామస్వామి నివాస్ రెడ్డి, పాల్వాయి మధుసూదన్ రెడ్డి, దుంప శ్రీధర్ రావు, శ్రీనివాస్ నాయకులు పాల్వాయి జనార్దన్ రెడ్డి, గంగదేవి రాములు, జొన్నవాడ భాస్కర్ రెడ్డి, మేకల భూపాల్ యాదవ్, అంజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పురోహితులు విజయ్ కుమార్ శర్మ, శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.